క్లుప్తంగా

అన్నదానం


అన్నదానం చేస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు తార

చొప్పదండి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి ఇటీవల మృతి చెందారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం కాట్నపల్లి ఎంపీటీసీ కట్టెకోల తార, లక్ష్మణ్ దంపతులు రూపాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సంబోజి సునీల్, నిట్టు వేణు, దండె కృష్ణ, పెద్దెల్లి శ్రీనివాస్, కదారి గంగరాజు, నవీన్, దేవేందర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం


రవీందర్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఇల్లందకుంట: ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశ్ అధ్యక్షతన ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ పిట్టల రవీందర్‌ను శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, కేడీసీసీ బ్యాంకు జిల్లా వైస్ చైర్మన్ పింగిళి రమేశ్ శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల నాయకులు పండుగ బాలు, జె.కుమారస్వామి, చిరంజీవి, సురేష్, చరణ్, ప్రశాంత్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోయూనియన్ అధ్యక్షుడిగా ప్రసాద్

చొప్పదండి: భారత్ మినీడోర్ ఆటో యూనియన్ చొప్పండి నూతన అధ్యక్షుడిగా పాలూరి ప్రసాద్ ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా నురకుల గంగరాజు, కోశాధికారిగా లంక రవి, ప్రధాన కార్యదర్శిగా పోగుల రమేశ్, గౌరవ అధ్యక్షుడిగా యామ తిరుపతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో చొక్కాళ్ల లక్ష్మణ్, రమేశ్, చీకట్ల శంకర్, చొరేగుల సతీశ్, ముంజల సాగర్, ఏగోలపు రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ


ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

మానకొండూర్: మండలంలోని గంగిపల్లి యాదవ సంఘం యూత్ కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా జిల్లాల ప్రదీప్‌యాదవ్, ఉపాధ్యక్షుడిగా బండి రాజుయాదవ్, ప్రధాన కార్యదర్శిగా నూకల పర్శరాములు యాదవ్, డైరెక్టర్లుగా హరీశ్, బండి వేణు, జక్కుల రాకేశ్, రాదారపు రాజ్‌కుమార్, రాకేశ్, సాగర్, చిరంజీవిని ఎన్నుకున్నారు.

మత్తుపదార్థాలకు బానిసకావొద్దు


యువకులతో మాట్లాడుతున్న ఎస్సై లక్ష్మారెడ్డి

శంకరపట్నం: యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దని కేశవపట్నం ఎస్సై లక్ష్మారెడ్డి సూచించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ట్రాఫిక్‌రూల్స్, మత్తుపదార్థాల అనార్థాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... విద్యార్థులు శ్రద్ధగా చదువుతూ ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసి అనిల్, శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం


విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎస్సై లక్ష్మారెడ్డి

శంకరపట్నం: మండలంలోని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో 30 రోజులుగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎస్సై లక్ష్మారెడ్డి ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసి అనిల్, యూత్‌క్లబ్ అధ్యక్షుడు అభిలాష్, శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.


వెన్కెపల్లి ఉన్నత పాఠశాల


చిగురుమామిడి: బరిగెలపల్లెలో పేరెంట్స్‌కు అవగాహన కల్పిస్తున్న టీచర్లు(ఫైల్)

'బడిబాట'తో పూర్వ వైభవం

సైదాపూర్/చిగురుమామిడి: మండల కేంద్రం వెన్కెపల్లి ఉన్నత పాఠశాల పూర్వ వైభవం సంతరించుకోవడానికి ఉపాధ్యాయులు, గ్రామస్తులు కృషి చేస్తున్నారు. బడిబాటలో భాగంగా గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు, సామాజిక కార్యకర్తల సహకారంతో స్కూల్‌లో విద్యార్థుల సంఖ్యను పెంచారు. పదిమంది ఉన్న పదో తరగతిలో 30కి పైగా విద్యార్థులను చేర్పించారు. 1957లో ప్రారంభమైన వెన్కెపల్లి ఉన్నత పాఠశాలలో ఎంతో మంది చదువుకొని ఎమ్మెల్యే, ఎంపీ, ఐఏఎస్, ఐపీఎస్‌లు అయ్యారు. ఎందరో మహోన్నతులను అందించిన పాఠశాల పదేళ్లుగా నుంచి నిరాధరణకు గురైంది. స్కూల్ ఆవరణ, మైదానం తాగుబోతులకు అడ్డాగా మారడంతోపాటు ప్రహరీలేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయమైంది. హెచ్‌ం దేవేందర్‌రెడ్డి ఉపాధ్యాయులతో పాటు గ్రామంలోని రిటైర్డ్ టీచర్లు, నాయకులు, సామాజిక కార్యకర్తలను కలిసి విద్యార్థుల సంఖ్య పెరగడానికి సహకరించాలని కోరారు. మండల కేంద్రంతో పాటు జాగీర్‌పల్లి, గర్రెపల్లి, ఘనపూర్, వెంకటేశ్వర్లపల్లి, తదితర గ్రామాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు స్కూల్‌లో చేరేలా ఒప్పించారు. బడికి పూర్వ వైభవం వస్తుందన్న సంతోషంతో ఎంపీటీసీ జంపాల సంతోష్, సామాజిక కార్యకర్త గాదెపాక కుమార్‌రాజా, విశ్రాంత ఉపాధ్యాయుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి పూర్వ విద్యార్థుల పాఠశాలలో శ్రమదానం చేశారు. ఎంపీడీవో యాదగిరి, ఎంపీవో సురేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, తదితరులు కృషిచేశారు.


వెన్కెపల్లి ఉన్నత పాఠశాల మైదానంలో శ్రమదానం చేస్తున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు(ఫైల్)

చిగురుమామిడి మండలంలో కొన్ని పాఠశాలలు మూతపడగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో కొన్ని పునఃప్రారంభం కానున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో 2012–13 విద్యాసంవత్సరంలో పదిమంది విద్యార్థులలోపు ఉన్న బందారుపల్లి, బ ంజేరుపల్లి, అంటకాలపల్లి, అరకాలపల్లి, నర్సింహులపల్లి, గునుకులపల్లి, పెద్దమ్మపల్లి, ఎస్సీకాలనీ ఇందుర్తిలో నిర్వహించిన పాఠశాలలను మూసివేసి ఉపాధ్యాయులను వేరే స్కూళ్లకు డిప్యూటేషన్‌పై ప ంపించారు. అప్పటి నుంచి ఆయా గ్రామాల్లో పేద, మధ్య తరగతి కుటుంబాలు అప్పు చేసి పిల్ల లను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించారు. ఏళ్లుగా మూతపడిన పాఠశాలలు కొన్ని శిథిలావస్థకు చేరుకోగా మరికొన్ని పశువుల పాకలుగా మారాయి. గాగిరెడ్డిపల్లికి హామ్లెట్ గ్రామం బరిగెలపల్లిలో అధికారులు, టీచర్లు ఇటీవల బడిబాట నిర్వహించారు. గ్రామ ప్రత్యేకాధికారి, మండలపరిషత్ సూపరి ంటెండెంట్ ఖాజామొయినొద్దీన్ ప్రత్యేక చొరవ తీ సుకుని ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రుల కు అవగాహన కల్పించారు. మీ పిల్లల భవిష్యత్‌కు మాదే బాధ్యత అంటూ భరోసా ఇవ్వడంతో తల్లి దండ్రులు పాఠశాలలో చేర్పించేందుకుముందుకు వచ్చారు. బడిబాటలో ఇరవై మందివరకు విద్యార్థులు ఎన్‌రోల్ అయ్యారని, ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్న మరికొంత మంది విద్యార్థులు కూడా వస్తారని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

మొక్కలు నాటిన బీజేపీ నాయకులు


రామడుగులో మొక్కలు నాటుతున్న నాయకులు


జమ్మికుంట: మన్‌కీ బాత్ వీక్షిస్తున్న నాయకులు

హుజూరాబాద్: ప్రధాని నరేంద్రమోదీ మనకీబాత్ కార్యక్రమాన్ని ఆదివారం పట్టణంలోని 36వ వార్డులో బీజేపీ నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి, నాయకులు తదితరులు ఉన్నారు.

గన్నేరువరం: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుప్పాల రఘు అన్నారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకుని మండలకేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. అనంతరం 192 పోలింగ్ బూత్‌లో ప్రధాని నరేంద్రమోదీ మన్‌కీ బాత్ వీక్షించారు. ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు మచ్చ బాలరాజు, జాలి శ్రీనివాస్‌రెడ్డి, హరీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానకొండూర్‌రూరల్: మండలంలోని లక్ష్మీపూర్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్‌లో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ప్రధాని మోదీ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈకార్యక్రమంలో మరీశ్, విక్రం, ప్రభాకర్, కొండల్, నవీన్, రమేశ్ పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మొక్కలు నాటడంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో మొక్కలు నాటి ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని కార్యకర్తలతో కలిసి వీక్షించామన్నారు. నాయకులు కంకణాల రవీందర్‌రెడ్డి, రమేష్, చదువుసాయిరెడ్డి, రమణాచారి, నల్ల దేవేందర్‌రెడ్డి, ఒద్దుల దేవేందర్, ఓదెలు, శ్రీకాంత్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని 179 వ బూత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ పట్టణ అధ్యక్షుడు జీడీ మల్లేష్ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం వీక్షించారు. దేశ ప్రజలను ఉద్దేశించి కొత్త విషయాలను మోదీతో పంచుకునే గొప్ప కార్యక్రమం అన్ని అన్నారు. ఆక్సిజన్ వెలకట్టలేనిదని, చెట్లను కాపాడడంలో ప్రభుత్వాలు విఫలమౌతున్నాయని, చెట్లను సంరక్షించడంలో బీజేపీ కార్యకర్తలు ముందుండాలని మన్‌కీ బాత్‌లో మోదీ ప్రస్తావించారని అన్నారు. అనంతరం పట్టణంలో పలు వార్డుల్లో మొక్కలు నాటారు. బీజేపీ నాయకులు శ్రీనివాస్, రాజేందర్, రవి, స్వామి, మధు యాదవ్, రవిచంద్రరెడ్డి, కైలాసకోటి గణేశ్, అశోక్, సుధకర్ రెడ్డి, నిరుపరాణి, బద్రిపాల్గొన్నారు.

రామడుగు: డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్‌ను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రం రామడుగులో బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. గ్రామాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు దండు కొంరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ రవీందర్, నాయకులు శ్రీకాంత్‌గౌడ్, రామ్, సింగసాని మల్లేశం, లక్ష్మణ్, శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, కనుకరాజ్, బొజ్జ తిరుపతి పాల్గొన్నారు.


గన్నేరువరంలో


మానకొండూర్: లక్ష్మీపూర్‌లో....

దారి పునరుద్ధరణ



సాక్షి ఎఫెక్ట్..

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ చెరువు మత్తడిలో తొలగించిన పైపులను ఆదివారం మళ్లీ వేసి రోడ్డు ఏర్పాటు చేశారు. 'చెరువు మత్తడి పైపులు తొలగింపు' అనే కథనం 'సాక్షి'లో ఆదివారం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. గ్రామంలోని రైతులు, ప్రజలు పోచమ్మగుడికి వెళ్లేందుకు చెరువు మత్తడి నుంచి వెళ్తారు. వర్షం కురిసినప్పుడు మత్తడి దూకడంతో వర్షపు నీటిలో వెళ్లడానికి ఇబ్బందిపడుతున్నామని రైతులు పైపులు వేసిమట్టి మొరంతో చదును చేసుకున్నారు. ఓ రైతు తన పొలం మునుగుతుందని భావించి పైపులను తొలగించాడు. కథనానికి స్పందించిన అధికారులు అదే వ్యక్తితో పైపులు వేయించి మట్టితో చదునుచేయించారు. దీంతో పోచమ్మ గుడి, వ్యవసాయబావుల వద్దకు వెళ్లడానికీ మార్గం సుగమమైంది.

ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి గాయాలు

శంకరపట్నం: మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో ఆదివారం బైక్ ఢీకొనడంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. రాజాపూర్ గ్రామానికి చెందిన తోట్ల రాజయ్య ఆముదాలపల్లి వారసంతలో కూరగాయలు కొనుగోలు చేసేందుకు వెళ్లాడు. కేశవపట్నం వైపు వెళ్తున్న వ్యక్తి బైక్‌తో ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో హుజూరాబాద్ ఆసుపత్రికి తరలించారు.

అధ్వానంగా రోడ్డు



రామడుగు: మండలంలోని వెలిచాల– వెదిర రోడ్డు బురదమయంగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. రోడ్డుపై కనీసం నడవడానికి కూడా వీల్లేని పరిస్థితి నెలకొందని, పంటపొలాల వద్దకు వెళ్లలేక పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణం స్పందించి రోడ్డు మరమ్మతు చేయాలని కోరుతున్నారు.

ఇసుక లారీల పట్టివేత


తిమ్మాపూర్: అనుమతుల్లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను పట్టుకున్నట్లు ఎల్ఎండీ ఎస్ఐ చేరాలు తెలిపారు. ఆదివారం ఉదయం రేణికుంట నుంచి ఇసుక తరలిస్తున్న టిప్పర్‌తో పాటు కొత్తపల్లిలో ఇసుకను తరలించేందుకు సిద్ధంగా ఉన్న లారీ, జేసీబీని సీజ్ చేసి డ్రైవర్లు హర్షవర్ధన్, సాయికుమార్‌ను అదుపులోకి తీసుకున్నామని వివరించారు.

నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న సామాజిక కార్యకర్త సాయిరాం

జమ్మికుంట: పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నించినందుకే తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం అన్నారు. ఆదివారం పట్టణంలో విలేకర్లతో మాట్లాడారు. పట్టణంలోని పలు పాఠశాలలు నిబంధనలకు వ్యతిరేకంగా కొనసాగుతున్నాయని ప్రశ్నించానని, ఆరోపణలు అవాస్తవమనే ఆధారాలుంటే బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఓ పాఠశాల లో పర్మిషన్ లేకుండానే సీబీఎస్ఈ కొనసాగుతుందని పలుమార్లు విద్యాధికారికి ఫిర్యాదు చేశానన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, ఇకనైనా నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

పిల్లిని చంపిన కొండచిలువ



శంకరపట్నం: మండలంలోని కాచాపూర్‌లో ఆదివారం కొండచిలువ పిల్లిని పట్టుకుని చంపిన సంఘటన చోటుచేసుకుంది. ఓ మహిళ ఇంటినుంచి బయటకు వెళ్తుండగా మార్గమధ్యలో పిల్లిని కొండచిలువ చంపుతుండగా చూసి కేకలు పెట్టింది. గ్రామస్తులు సంఘటన వద్దకు చేరుకోగా అప్పటికే పిల్లి మృతిచెందింది, కొండచిలువతో ప్రమాదం జరుగుతుందని భావించి కర్రలతో కొట్టి చంపేశారు.

ఎన్నికల హామీ అమలయ్యేనా..



శంకరపట్నం: అర్కండ్ల వాగుపై బ్రిడ్జి నిర్మిస్తామని ఎన్నికల సమయంలో నాయకులిచ్చిన హామీలు నెరవేరుతాయా లేదా అన్న అనుమానాలు ప్రజల్లో నెలకొంటున్నాయి. గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ భూములు వాగుకు అవతలి వైపు ఉన్నాయి. వర్షాకాలంలో వాగు ప్రవహించి లోలెవల్ బ్రిడ్జి నీటితో మునిగిపోవడంతో వరద నీటిలోనే రైతులు బ్రిడ్జి దాటి పోవాల్సి వస్తోంది. గతంలో రైతులు, కూలీలు, మహిళలు వర్షాకాలంలో వాగు దాటిన సమయంలో వరద ఉధృతికి కొట్టుకుపోవడంతో రక్షించిన సంఘటనలున్నాయి. వాగుపై బ్రిడ్జి నిర్మించాలని ఎన్నికల సమయంలో గ్రామానికి వచ్చిన ప్రస్తుత కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు దరఖాస్తులు సమర్పించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీలిచ్చిన నేతలు.. ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణంపై ఎలాంటి నిధులు మంజూరు చేయలేదు. అధికారులు, నాయకులు ఇప్పటికైనా ప్రజల అవసరాలను గుర్తించి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.

'రైతు భరోసా'పై అభిప్రాయ సేకరణ


మానకొండూర్: మాట్లాడుతున్న గోవిందరెడ్డి

మానకొండూర్: మానకొండూర్ విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు రైతుభరోసాపై తీర్మానాలు చేశారు. సొసైటీ కార్యాలయ ఆవరణలో ఆదివారం ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పదెకరాల భూమి ఉన్న వారికి రైతుభరోసా ఇవ్వాలని, ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లించేవారికి, సాగులో లేని భూములకు రైతుభరోసా ఇవ్వొవద్దని తీర్మానించారు. పట్టాదారు పాసుపుస్తకం యూనిట్‌గా తీసుకోవాలన్నారు. ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు వెంకటస్వామి, కరుణాకర్‌రెడ్డి, మహేందర్, తిరుపతిరెడ్డి, రమ, అంజిత్‌రావు, సుధారాణి, తిరుపతిగౌడ్, సత్యనారాయణ, అనంతరెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కరణ్‌కుమార్, ఏవో శ్రీనివాస్‌రెడ్డి సీఈవో లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి, గద్దపాక గ్రామాల్లోని సహకార సంఘం ఆధ్వర్యంలో రైతువేదికలో రైతుభరోసాపై అభిప్రాయ సేకరణ నిర్వహించారు. జిల్లా సహకార బ్యాంక్ డిప్యూటీ సీఈఓ మనోజ్‌కుమార్, ఏఓ శ్రీనివాస్, విండోచైర్మన్లు తిరుపతిరెడ్డి, సంజీవరెడ్డి, సీఈఓలు శ్రీనివాస్, సదయ్య, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

వీణవంక: రాష్ట్ర ప్రభుత్వం ఐటీ రిటర్న్స్‌తో సంబంధం లేకుండా రైతు భరోసా ఇవ్వాలని రైతులు కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోరైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణపై ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఐదు, పదిఎకరాల వరకు రైతుభరోసా వర్తింపజేయాలని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అనంతరం సొసైటీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతుల అభిప్రాయాలను అధికారుల సమక్షంలో సేకరించాని, రికార్డులో నమోదు చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. సొసైటీ చీఫ్ ఆడిటర్ మనోజ్‌కుమార్, ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, సీఈ ప్రకాశ్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు సమ్మిరెడ్డి, గెల్లు మల్లయ్య, సీహెచ్ శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఏఈవో శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

'రైతు భరోసా' విడుదల చేయాలి


మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్

చొప్పదండి: వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతులు పనుల్లో నిమగ్నమైనందున రైతు భరోసా నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎంపీపీ రవీందర్ కోరారు. ఆదివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. సభ్యులు పలు సమస్యలను ఏకరువు పెట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు సమయపాలన పాటించేలా చూడాలని ఎంపీటీసీ కృష్ణారెడ్డి కోరారు. రాగంపేటలో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరయ్యేలా, ఇంకుడు గుంతల బిల్లులు ఇప్పించాలని ఎంపీటీసీ మంగ కోరారు. ఆర్నకొండ, గోపాల్‌రావుపేట మధ్య మంజూరైన రోడ్డు పనులు ఎందుకు ప్రారంభించడం లేదని సభ్యులు ప్రశ్నించారు. అనంతరం పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న మండల పరిషత్ పాలకవర్గ సభ్యులను అధికారులు ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఎంపీవో రాజగోపాల్ రెడ్డి, ఏఈ విజయసారథి, అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చొప్పదండి: చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 2002–03 పదో విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేముల జనార్దన్, పూర్ణచంద్రరావు, ప్రకాశ్, లక్ష్మీనర్సయ్య, విశ్వనాథం, ఊర్మిలాదేవి, అనితా దేవి, మంజుల, మాధురి, వినోద, ఇందిర, యశోద, భారతి, తదితరులు పాల్గొన్నారు.